సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU



We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu



అమరావతి, సంపుట(Vol): 5 సంచిక (Issue): 187. పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శుక్రవారం, 22-12-2023
9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


# జగనన్న విదేశీ విద్యాదీవెన-జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం







**● పేద విద్యార్థులకు సైతం విదేశాల్లోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పిస్తూ... మరోవైపు సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి అత్యున్నత స్థాయి విధానపరమైన నిర్ణయాల్లో భాగస్వామి కావాలన్న విద్యార్థుల కలల సాకారానికి ఆర్థిక తోడ్పాటునందిస్తూ...**

**● విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన 390 మంది విద్యార్థులకు రూ.41.60 కోట్లను... సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 95 మంది, వారిలో తిరిగి మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది అభ్యర్థులకు ప్రోత్సాహకంగా రూ.100.50 లక్షలను మొత్తం రూ.42.60 కోట్లను తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్.**

**● అన్ని జిల్లాల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న కలెక్టర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులే కాకుండా విదేశీ విద్యాదీవెన పొందుతూ. విదేశాల్లో చదువుకుంటూ అక్కడ నుంచి వీసీలో పాల్గొన్న మన పిల్లలందరికీ అభినందనలు.**

**● రెండు మంచి కార్యక్రమాలకు శ్రీకారం. రెండు మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. దేవుడి దయ వల ఈ రెండు మంచి కార్యక్రమాలు చేయడం, ఆ ఆనందాన్ని పొందడం దేవుడిచ్చిన అదృష్టం.**

### రూ.1.25 కోట్లు వరకూ ఫీజు చెల్లించే కార్యక్రమం.

ఈ రెండు కార్యక్రమాల్లో ఒక ప్రత్యేకత ఉంది. వీటి ద్వారా మన రాష్ట్రంలో ఎవరికైనా ఒక ఆకాంక్షను క్రియేట్ చేయగలుగుతున్నాం. మన రాష్ట్రంలో ఎవరైనా కష్టపడి చదవితే, మంచి యూనివర్సిటీల్లో సీటు వస్తే.. ఫీజులు ఎంతైనా మనం ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మనం కానీ, మన తల్లిదండ్రులు కానీ ఎటువంటి అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం, జగనన్న తోడుగా ఉంటాడని భరోసాను ఈ కార్యక్రమం ద్వారా కల్పిస్తున్నాం. సాచ్యురేషన్ విధానంలో, పారదర్శకంగా ఎవరికైనా టైమ్స్ రేటింగ్స్‌లో కానీ, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో కానీ, క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో కానీ టాప్%--%50 కాలేజీలకు సంబంధించి 21 ఫ్యాకల్టీలలో ఉన్న దాదాపు 350 కాలేజీలలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరికి సీటు వచ్చినా మొత్తం ఫీజు... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల పిల్లలకు రూ.1.25 కోట్లు వరకు తోడుగా నిలబడే కార్యక్రమం, మిగిలినవారికి రూ.1కోటి వరకు.. దాదాపు మొత్తం ఫీజు అందించే కార్యక్రమం జరుగుతోంది.

ఈ సంవత్సరం దాదాపుగా 51 మందికి కొత్తగా అడ్మిషన్లు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వారికి ఫీజులు కోసం రూ.9.50 కోట్లు ఇవ్వడం జరుగుతోంది. ఇదొక్కటే కాకుండా విదేశాల్లో ఉన్నత విద్య కోసం ఇప్పటివరకు చదువుతున్న 408 మందిలో ఈ సీజన్‌లో ఫీజులు చెల్లించాల్సిన 390 మందిని కలుపుకుంటే...వారికి కూడా రూ.41.60 కోట్ల రూపాయలు ఇస్తున్నాం. మొత్తం ఈ 408 మంది పిల్లల కోసం రూ.107 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

గొప్ప సంతృప్తినిచ్చే కార్యక్రమమిది.
ఈ పథకం చాలా సంతృప్తినిచ్చే కార్యక్రమం. కారణం మిమ్మల్ని చూసి మిగిలిన వాళ్లు కూడా స్ఫూర్తి పొంది.. ఇదే మాదిరిగా టాప్ కాలేజీల్లో సీట్లు తెచ్చుకుని.... మీ తలరాతలు మార్చుకోవడమే కాకుండా... మీరు బాగా ఎదిగిన తర్వాత మీకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిన సహాయాన్ని గుర్తుంచుకోవాలి. మంచి సీఈఓలుగా పెద్ద, పెద్ద సంస్థల్లో మీరు పేరు సంపాదించుకున్న తర్వాత రాష్ట్రాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలి. ఇంకా ఎక్కువ మన పిల్లలకు మీరు మంచి చేయాలన్నదే నా తాపత్రయం, కోరిక.

### ఎంత పెద్ద ఫీజులున్నా భరోసానిస్తూ...

ఈ ఫీజులు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఆయా యూనివర్సిటీల్లో సీట్లు సంపాదించిన 51 మందిని చూస్తే.. కార్నిగీ మిలాన్ యూనివర్సిటీలో దాదాపు రూ.90 లక్షలు ఫీజు. చెల్లెమ్మ రూపకు కార్నిగీ మిలాన్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్‌కు రూ.89 లక్షలు చెల్లించాం. తమ్ముడు సాంబశివకు న్యూయార్క్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ కోసం రూ.89 లక్షలు ఫీజు చెల్లించాం. కొలంబియా యూనివర్సిటీలో ప్రకీర్త్ ఇంజనీరింగ్ విద్య కోసం రూ.75.87 లక్షలు, వాషింగ్టన్ యూనివర్సిటీ, సెయింట్ లూయిస్‌లో శ్రేయ కోసం రూ.75 లక్షలు ఫీజు, యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్ యానాబర్‌లో మరియం కోసం రూ.67.50 లక్షలు ఫీజులు చెల్లించాం. ఇలా 51 మంది ఉన్నారు. ఇవన్నీ చూస్తుంటే ఫీజులన్నీ ఏ స్థాయిలో ఉన్నాయంటే సీటు వచ్చినా కూడా అక్కడకు వెళ్లి చదవడానికి ధైర్యం సరిపోదు. ఇటువంటి ఫీజులు కట్టడానికి ఎంత అప్పుచేయాలి, ఎక్కడ అప్పు చేయాలి, ఒకవేళ అప్పులు చేస్తే తిరిగి చెల్లించడం ఎలా అన్నది ప్రతి తల్లిదండ్రికి సంశయం కలిగే పరిస్థితి. అటువంటి పరిస్థితిని పూర్తిగా మార్చడం కోసం, అటువంటి పరిస్థితులో ఉన్నవాళ్లకు ఇలాంటి టాప్ కాలేజీలలో సీటు వస్తే... ప్రభుత్వం మీకు అన్నిరకాలుగా తోడుగా ఉంటుందనే నమ్మకం, భరోసా కల్పిస్తూ శాచ్యురేషన్ విధానంలో, ప్రతి ఒక్కరికీ మీరు స్ఫూర్తిగా నిలిచేలా.. అడుగులు పడుతున్నాయి.

మరింత ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ... ఈ 408 మందిలో వార్షికాదాయం రూ.8లక్షలలోపు ఉన్నవారెవరైనా.. ఇందులో కవర్ అవుతారు. ఇది దేవుడిచ్చిన గొప్ప అవకాశంగా వారికి ప్రభుత్వం నుంచి సహాయసహకారాలు అందుతున్నాయి.

మీ అందరికీ మరోసారి అభినందనలు. దీనివల్ల అట్టడగువర్గాలు అత్యధికంగా బాగుపడాలని మనసారా కోరుకుంటున్నాను. దాదాపుగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల నుంచి 45 శాతం ఉంటే.. మిగిలిన 55 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంబంధించిన వాళ్ళున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ మంది అట్టడుగు వర్గాల నుంచి ఉత్తీర్ణులై మన రాష్ట్రం పేరును, వారి కుటుంబాలను కూడా ఈ స్థాయి నుంచి మరో స్థాయికి తీసుకునే పోయేవిధంగా దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించాలని, మీ వల్ల రాష్ట్రానికి కూడా మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను.

### స్ఫూర్తి నిచ్చే వ్యక్తులుగా ఎదగాలని..

ఇవాళ ఇంకో మంచి కార్యక్రమం కూడా జరుగుతుంది. మన రాష్ట్రంలో యువత ఎవరైనా ఐఏఎస్, ఐపీఎస్ కావాలని కలగంటారు. ఇక్కడ నుంచి కూడా స్ఫూర్తి నిచ్చే వ్యక్తులు, వారి విజయాల కథలు రావాలన్న తపన, తాపత్రయంతో దీనికి సంబంధించి మరో కార్యక్రమం ప్రారంభిస్తున్నాం.ఎవరైనా ప్రిలిమ్స్ పాసైనవారికి రూ.1 లక్ష ఇచ్చేట్టుగా, ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు వెళితే మరో రూ.50 మొత్తంగా రూ.1.50 లక్షలు వచ్చేట్టుగా ఏర్పాటు చేశాం. ఎన్నిసార్లు వాళ్లు రాసినా ఈ సపోర్టు వారికి కంటిన్యూ అవుతుంది. ఈ రకంగా చేయడం వల్ల ఇంకా ఎక్కువ మంది స్ఫూర్తి పొందుతారు. ఇంకా ఎక్కువ మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు మన రాష్ట్రం నుంచి అవుతారన్న తపన, తాపత్రయంతో అడుగులు వేస్తూ.. ఆ దిశగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం.

ఈకార్యక్రమం ద్వారా 95 మంది తమ్ముళ్లు ప్రిలిమ్స్ క్లియర్ చేసారు వాళ్లకు రూ.1లక్ష ఇస్తున్నాం. 11 మంది ప్రిలిమ్స్ స్టేజ్ నుంచి ఇంటర్వ్యూ వరకు వెళ్లారు. వారికి మరో రూ.50 వేలు కూడా ఇస్తూ ఈ రోజు ప్రారంభిస్తున్నాను.

ఈ రెండు విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం మీ మందు ఉంచే విషయం ఏమిటంటే.. ప్రభుత్వంలో శాచ్యురేషన్, ట్రాన్స్‌ఫరెన్సీ అనే పదాలను మీ ముందుంచుతున్నాం. అర్హత ఉంటే.. ఎవరికైనా ప్రభుత్వం మంచి చేస్తుంది. ఎక్కడా, ఎవరికీ రికమండేషన్‌లు పనిచేయవు. ఎవరితోనూ సిఫార్సులు అవసరం లేదు. ఎవరు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. క్వాలిఫై అయి దరఖాస్తు చేసుకుంటే చాలు. నేరుగా మన ప్రభుత్వంలో మీకు మంచి జరుగుతుంది.

### చేతులు దులుపుకున్న గత ప్రభుత్వం

గతంలో ఇదే విదేశీ విద్యాదీవెనను గత ప్రభుత్వాలు కొద్దో గొప్పో చేయాలని ప్రారంభించాయి. కానీ ఇవాళ మనం చేస్తున్న విదేశీ విద్యాదీవెన కార్యక్రమం గత ప్రభుత్వ హయాంలో ఒక మోసంగా మిగిలిపోయింది. ఒకవైపు ఫీజులు రూ.70 లక్షలు, రూ.60లక్షలు, రూ.50లక్షలు కనిపిస్తుంటే.. రూ.10 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇలా చేయడం వల్ల ఏ ఒక్కరికీ మంచి జరగదు. అప్పులు పాలయ్యే పరిస్థితి ఎప్పటికీ మారదు. ఎప్పటికీ బ్రతుకులు మారవు. ఏదో చేశామంటే చేశామన్న పరిస్థితి. దాన్ని కూడా సక్రమంగా మనసు పెట్టి చేయలేదు. చిత్తశుద్ధి లేదు. దాదాపుగా 3,326 మందికి 2016%--%17 సంవత్సరానికి సంబంధించి రూ.318 కోట్ల బకాయిలుగా వదిలేశారు. యూనివర్సిటీలకు సంబంధించిన కాలేజీల్లోనూ పారదర్శకత లేదు. ఎల్లయ్య, పుల్లయ్య కాలేజీల్లో సీట్లు వచ్చినా, రికమెండేషన్‌లు పెట్టుకుని కొంతమంది మాత్రమే అర్హత పొందేవారు. ఇవన్నీ ఇప్పుడు మార్పుచేశాం.

### అర్హతే ప్రామాణికంగా ఎంపిక.

అర్హత మాత్రమే ప్రామాణికంగా తీసుకున్నాం. సిఫార్సులు, రాజకీయ జోక్యం, అవినీతి, లంచాలు లేవు. ఎవరికైనా 21 ఫ్యాకల్టీలలో, టాప్ 50 కాలేజీలలో ఎవరికి సీటు వచ్చినా రూ.1.25 కోట్లు వరకు గరిష్టంగా పరిమితిపెట్టాం. మన పిల్లలు పోటీ ప్రపంచంలో ఎదగాలని ఇవన్నీ చేస్తున్నాం. మన పిల్లలు పోటీ ప్రపంచంలో లీడర్లుగా ఎదగాలి, రాష్ట్రానికి ఏదో ఒక రోజు, ఎప్పుడో ఒక రోజు మంచి చేసే అవకాశం, పరిస్థితి రావాలి. మీ కథనాలు స్ఫూర్తిగా నిలవాలని మనసారా కోరుకుంటున్నానని చెబుతూ.. అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని సీఎం తన ప్రసంగం ముగించారు.

### విద్యారంగంపై చెరగని సంతకం..! జగనన్న ప్రభుత్వం ఈ 55 నెలల కాలంలో విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు

జగనన్న అమ్మఒడి
జగనన్న విద్యా కానుక
పిల్లలకు ఉచిత ట్యాబ్ లు, తరగతి గదుల్లో ఐఎఫ్ పీలు,
మన బడి నాడు-నేడు
జగనన్న విద్యా దీవెన
జగనన్న వసతి దీవెన..
జగనన్న గోరుముద్ద..
ఇంగ్లీషు మీడియం విద్య.. CBSE మొదలు ఐబీ వరకు..
సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ బైలింగువల్ టెక్స్ట్ బుక్స్
జగనన్న విదేశీ విద్యాదీవెన
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా

ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 55 నెలల్లో చేసిన వ్యయం...

జగనన్న అమ్మ ఒడి –లబ్ధిదారుల సంఖ్య – 44,48,865, అందించిన మొత్తం రూ. కోట్లలో 26,067, గత ప్రభుత్వంలో ఈ పథకం లేదు
జగనన్న విద్యా కానుక – లబ్ధిదారుల సంఖ్య – 43,10,165, అందించిన మొత్తం రూ. కోట్లలో 3,367, గత ప్రభుత్వంలో స్కూల్స్ తెరిచిన ఆరు ఏడు నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు, కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి
జగనన్న గోరుముద్ద – లబ్ధిదారుల సంఖ్య – 43,26,782, అందించిన మొత్తం రూ. కోట్లలో 4,417, గత ప్రభుత్వంలో నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు
పాఠశాలల్లో నాడు నేడు మొదటి దశ – స్కూల్స్ – 15,715, అందించిన మొత్తం రూ. కోట్లలో 3,669
పాఠశాలల్లో నాడు నేడు రెండో దశ –స్కూల్స్ %--% 22,344, అందించిన మొత్తం రూ. కోట్లలో 8,000, గత ప్రభుత్వంలో శిథిలావస్థలో బడులు, సౌకర్యాల లేమి
వైఎస్సార్ సంపూర్ణ పోషణ – లబ్ధిదారుల సంఖ్య – 35,70,675, అందించిన మొత్తం రూ. కోట్లలో 6,688, గత ప్రభుత్వంలో నామమాత్రంగా పౌష్టికాహారం, అదీ కొందరికే
స్వేచ్ఛ (శానిటరీ న్యాప్కిన్స్) – లబ్ధిదారుల సంఖ్య – 10,01,860, అందించిన మొత్తం రూ. కోట్లలో 32, గత ప్రభుత్వంలో లేదు
జగనన్న విద్యా దీవెన – లబ్ధిదారుల సంఖ్య – 26,98,728, అందించిన మొత్తం రూ. కోట్లలో 11,901, గత ప్రభుత్వంలో ఇచ్చినవే అరకొర ఫీజులు
జగనన్న వసతిదీవెన– లబ్ధిదారుల సంఖ్య – 25,17,245, అందించిన మొత్తం రూ. కోట్లలో 4,276
జగనన్న విదేశీ విద్యా దీవెన – లబ్ధిదారుల సంఖ్య – 408, అందించిన మొత్తం రూ. కోట్లలో 107, గత ప్రభుత్వలో ఇచ్చింది అరకొర, అదీ తమ వారికే
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా – లబ్ధిదారుల సంఖ్య – 46,062, అందించిన మొత్తం రూ. కోట్లలో 349, గత ప్రభుత్వంలో ఇచ్చిందే తక్కువ
డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్లు–లబ్ధిదారుల సంఖ్య – 9,52,925, అందించిన మొత్తం రూ. కోట్లలో 1,306
6 వ తరగతి ఆపైన ప్రతి తరగతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, తరగతి గదులు 62,000, ఇతర పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు (స్కూళ్ళు) 45,000, మొత్తం వ్యయం రూ. కోట్లలో 838, గత ప్రభుత్వంలో ఇవేమీ లేవు.
మొత్తం వ్యయం రూ. 71,017 కోట్లు

## పోలిపల్లి బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్

వ్యక్తి, వర్గ, పార్టీ ప్రయోజనాలను దాటి... ఓ సాటి మనిషిగా... ఏమీ ఆశించకుండా నేను మీకు అండగా నిలబడ్డాను. తెలుగుదేశం, జనసేన మైత్రికి... బీజేపి అధినాయకత్వం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆశిస్తున్నాను...జనసేనాని పవన్ కళ్యాణ్.
చంద్రబాబును అన్యాయంగా జైలులో పెడితే బాధ కలిగింది
కష్టాల్లో ఉన్నప్పుడు సాయంగా ఉండాలని అనుకున్నా .
ఏదో ఆశించి టీడీపీకి మద్దతివ్వలేదు .
2024లో టీడీపీ–జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం
మార్పు తీసుకువస్తాం.. జగన్ ను ఇంటికి పంపుతాం .
జగన్ ఎమ్మెల్యేలను మార్చుతున్నారు .
వైసీపీ ప్రభుత్వం వస్తే ఎవరూ ఇళ్లలో ఉండలేని పరిస్థితి
రాష్ట్రానికి పెట్టుబడులు రావు.. ఉపాధి కల్పన జరగదు .
వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలనివ్వనని చెప్పాను .
వైసీపీ వ్యతిరేక ఓట్లు ఒకే వేదికపైకి రావడం సంతోషకరం
వైసీపీ ప్రభుత్వం మారాల్సిన అవసరం ఉంది .
ఏపీ భవిష్యత్తును నిర్దేశించే క్షణాలు ఇవి .
వైసీపీ పాలనలో ఏపీ అంధకారం అవుతుంది .
మన భవిష్యత్తును మనమే నిర్మించుకోవాలి .
వైసీపీ ప్రభుత్వం వస్తే ఎవరూ ఇళ్లలో ఉండలేని పరిస్థితి
రాష్ట్రానికి పెట్టుబడులు రావు .. ఉపాధి కల్పన జరగదు. వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలనివ్వనని చెప్పాను . వైసీపీ వ్యతిరేక ఓట్లు ఒకే వేదికపైకి రావడం సంతోషకరం. వైసీపీ ప్రభుత్వం మారాల్సిన అవసరం ఉంది .ఏపీ భవిష్యత్తును నిర్దేశించే క్షణాలు ఇవి .వైసీపీ పాలనలో ఏపీ అంధకారం అవుతుంది .మన భవిష్యత్తును మనమే నిర్మించుకోవాలి .ఏపీ భవిష్యత్తు నిలదొక్కుకునే వరకు పొత్తు ఉండాలి .టీడీపీ–జనసేన మైత్రి సుదీర్ఘంగా కాపాడుకోవాలి. టీడీపీ–జనసేన మైత్రి వర్ధిల్లాలి.మైత్రికి బీజేపీ ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నా టీడీపీతో సముక్తంగా కార్యక్రమాలు రూపొందిస్తాం.టీడీపీ–జనసేన ఉమ్మడి మేనిఫెస్టో రూపొందిస్తాం.టీడీపీతో సంయుక్తంగా కార్యక్రమాలు రూపొందిస్తాం.

## రైతులకు వార్షిక మొత్తంత్వరగా చెల్లిస్తారని...!

రైతులకు వార్షిక మొత్తం ఇంకా చెల్లించలేదని గ్రహించడం విడ్డూరంగా ఉంది. రాజధాని అమరావతి నిర్మాణానికి ఇచ్చిన భూములకు ప్రతిఫలంగా అమరావతి రైతులకు గత 8 సంవత్సరాలుగా వారి వార్షికాదాయం చెల్లించారని మీకు తెలుసు. కానీ ఈ సంవత్సరం ఇంకా చెల్లించలేదు. ప్రభుత్వం 2023 ఏప్రిల్ లేదా మే నెలల్లో చెల్లించాల్సి ఉంది. కానీ నేటికీ చెల్లించలేదు. ప్రభుత్వం వీలైనంత త్వరగా చెల్లిస్తారని ఆశిస్తున్నాను.

- ఎడిటర్, రాజధాని వార్తలు

# హైదరాబాద్‌లో కరోనా కేసులు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు 21 నమోదయ్యాయి. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పటకే రాష్ట్రాలను అప్రమత్తం చేసింది కేంద్ర ప్రభుత్వం. కరోనా టెస్టులు పెంచాలని సూచించింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

మరోవైపు, తెలంగాణ రాష్ట్రంలోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో రాష్ట్రంలో ఆరు కొత్త కోవిడ్ కేసులు వెలుగుచూసినట్లు తెలంగాణ వైద్యారోగ్య శాఖ తన కరోనా బులిటెన్‌లో వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తం 14 మంది కరోనా బారినపడి చికిత్స పొందుతున్నట్లు తెలిపింది. ఈ కేసులన్నీ హైదరాబాద్ నగర పరిధిలోనే ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

కోవిడ్ పాజిటివ్ వచ్చి తీవ్రమైన లక్షణాలతో ఉన్న రోగులు ప్రభుత్వ కోవిడ్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవచ్చని వైద్యారోగ్యశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వం కరోనా పరీక్షలు, రోగులకు అవసరమైన సదుపాయాలను అందించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా కొత్త ఒమిక్రాన్ వేరియంట్ జేఎన్.1 విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ప్రతి ఒక్కరూ ముఖానికి మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం, సానిటైజ్ చేసుకోవడం లాంటివి చేయాలని సూచించింది. అనవసరమైన ప్రయాణాలకు ఉండాలని పౌరులను అభ్యర్థించింది. జ్వరం, దగ్గు, జలుపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీర నొప్పులు, తలనొప్పి ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచనలు చేసింది. కాగా, కేరళ, గోవాతోపాటు పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు ఎక్కువగా నమోదువుతున్నాయి. దేశంలో కొత్త వేరియంట్ కేసులు 21 నమోదు కావడం గమనార్హం. ఒక్క గోవాలోనే 14 మంది దీని బారినపడినట్లు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్ బుధవారం వెల్లడించారు. మహారాష్ట్ర, కేరళలో ఒక్కొక్కటి చొప్పున కేసులు వెలుగుచూసినట్లు తెలిపారు. కరోనా వ్యాపిస్తున్న క్రమంలో అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## దేశవ్యాప్తంగా తగ్గిన ఉష్ణోగ్రతలు





● తెలుగు రాష్ట్రాల భయపెడుతున్న చలిపులి

**రాజధాని వార్తలు, అమరావతి:** ఢిల్లీలో 21-12-2023 ఉదయానికి కనిష్ట ఉష్ణోగ్రత 6.2 గా రికార్డు అయ్యింది. అంటే మామూలు ఉష్ణోగ్రతల కంటే రెండు డిగ్రీలు తగ్గాయి. మంచుతో రహదారులు కనిపించడంలేదు. శీతగాలులు ఉత్తర, ఈశాన్య ప్రాంతాలనుంచి రావడంతో దేశంలో చలితీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ తెలిపింది. తెలుగు రాష్ట్రాలు రెండూ కొద్ది రోజులుగా చలితీవ్రతతో వణుకుతున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రత10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉంటోంది. సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతల రికార్డు అవ్వడం ఇదే మొదటిసారి.

డిసెంబరులో సామాన్య ఉష్ణోగ్రతలు 4 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ చెబుతోంది. గత ఐదు రోజులుగా హైదరాబాద్ మొత్తం మంచుతో నిండిపోయింది. తెలంగాణలోని 33 జిల్లాలు ఉండగా, వాటిలో 29 జిల్లాల్లో సింగిల్ డిజిట్ చలి నమోదవుతోంది. ఆదిలాబాద్ , కొమరం, భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్లా, కరీంనగర్, పెదపల్లి, జయశంకర్ భూపాల్ పల్లి, ములుగు, మెదక్ జిల్లాలోని ప్రాంతాల్లో రానున్న 5 రోజుల్లో మూడు డిగ్రీల సెల్సియస్ నమోదవుతుందన్నారు.

ఏపీలోనూ అదే పరిస్థితి నెలకొంది. విశాఖలో 10 డిగ్రీల సెల్సియస్ కంటే ఉష్ణోగ్రతలు ఎక్కువగానే ఉన్నప్పటికీ.. ఏజెన్సీ ప్రాంతమైన అరకులో 2.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. దీంతో రెండు ప్రభుత్వాలు కనిష్ట ఉష్ణోగ్రతలున్న ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ ను ప్రకటించాయి.

# 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు

**దేశానికే దిక్సూచిగా రాష్ట్రంలో డిజిటల్ విద్యా విధానాన్ని తీర్చిదిద్ది.. స్థితిమంతుల పిల్లలకు ధీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యావకాశాలు కల్పిస్తూ.. వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చి దిద్దుతూ, జగన్ మామయ్య అందిస్తున్న కానుక..**

**రాష్ట్రవ్యాప్తంగా 10 రోజుల పాటు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం..**

**రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ. 620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లు ఉచితంగా పంపిణీ.. నేడు (21.12.2023) అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..**

**దాదాపు రూ.17,500కు పైగా మార్కెట్ విలువ గల ట్యాబ్ దాదాపు రూ.15,500 విలువ గల బైజూస్ కంటెంట్ తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి రూ. 33,000 లబ్ధి..**

**ప్రస్తుతం అందిస్తున్న 4,34,185 ట్యాబులతో కలిపి ఇప్పటివరకు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, బోధిస్తున్న ఉపాధ్యాయులకు రూ.1.305.74 కోట్లవ్యయంతో 9,52,925 ట్యాబులు అందజేత**

**రాజధాని వార్తలు:** 8వ తరగతి విద్యార్థులు పై తరగతులకు వెళ్లినప్పుడు కూడా ఉపయోగపడేలా 8వ తరగతితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్ లు అందజేత.. ఇప్పుడు అందించే ట్యాబ్ లలో 11,12 తరగతుల కంటెంట్ కూడా లోడ్ చేసేలా ట్యాబ్ మెమరీ కార్డ్ సామర్థ్యం 256%+దీ% కి పెంచి మరీ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

ఉచిత ట్యాబ్ లలో%ూ

ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, ఇంగ్లీష్, టోఫెల్ ప్రిపరేషన్లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా అన్ని ట్యాబ్ ల్లో జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ AI బాట్ (డౌట్ క్లియరెన్స్ బాట్) అప్లికేషన్.. మన పిల్లలు సులభంగా విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి పొందేందుకు వీలుగా డ్యులింగో DUOLINGO ఇన్‌స్టాల్ చేయబడింది..ఆన్లైన్ తో పాటు ఆఫ్లైన్లో కూడా పని చేసేలా ఏర్పాటు..

4 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి ఉచితంగా అందిస్తున్న రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్ ఇక 11, 12వ తరగతులకు కూడా.. తద్వారా 34.3 లక్షల మంది విద్యార్థులకు కంటెంట్ రూపేణా లబ్ధి..

ఉచిత ట్యాబ్ లలో..

మెమరీ కెపాసిటీ పెంచడంతో పాటు ట్యాబ్ సంరక్షణ కోసం రగ్డ్ కేస్. టెంపర్డ్ గ్లాస్ వంటి అదనపు హంగులు..

ట్యాబ్ లలో అవాంఛనీయ సైట్లు, యాప్స్ ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్ వేర్.. 3 ఏళ్ళ పాటు సంపూర్ణ వారంటీ.. ఏదైనా సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో లేదా మీ హెడ్మాస్టర్ కు ఇవ్వండి.. ఒక వారంలో రిపేర్ చేసైనా ఇస్తారు లేదా మార్చి వేరేదైనా ఇస్తారు...

డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో 62 వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్.. 45 వేల స్మార్ట్ టీవీలు..

ఐఎఫ్ పీలు, స్మార్ట్ టీవీలు, ఇంటర్నెట్:

డిజిటల్ విధానంలో బోధనకు వీలుగా ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి, ఆపైన ప్రతి తరగతి గదిలో ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్లో కూడా పని చేసేలా బైజూస్ కంటెంట్, ఏపీ ఎస్ఈఆర్ టి తయారు చేసిన ఈ-కంటెంట్ తో కూడిన 62వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్- 1-5 తరగతులకు ప్రతి స్కూల్లో ఒకటి చొప్పున దాదాపు 45 వేల స్మార్ట్ టీవీలు ఏర్పాటు.. ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదులకు డిజిటల్ మౌలిక వసతులు మరింత మెరుగుపరుస్తూ రాష్ట్రవాప్తంగా దాదాపు 45వేల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఫైబర్/ బ్రాడ్ బాండ్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే దిశగా వేగంగా అడుగులు..

**ఇంగ్లీషు మీడియం విద్య- సీబీఎస్ఈ మొదలు ఐబీ దాకా అడుగులు:**

పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు, వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన,.. సీబీఎస్ఈ మొదలు ఐబీదాకా అడుగులు..

ఇంటర్నేషనల్ బాకలారియేట్ IB గ్లోబల్ బోర్డ్ సర్టిఫికేషన్తో అనుసంధానం ద్వారా మన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ కాలేజీల్లో సీట్లు అయినా, ఉపాధి అయినా సులభంగా దక్కించుకునే అవకాశం..

విద్యార్థులను గ్లోబల్ సిటీజన్లుగా తీర్దిదిద్దేలా ఫ్యూచరిస్టిక్ స్కిల్స్ భాగంగా ఐవోటీ, ఏఐ, మెషిన్ లెర్నింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ లిటరసీ, మెటావర్స్, డేటా ఎనలెటిక్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎల్ఎల్ఎం, వీఆర్, ఏఆర్ వంటి పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తున్న జగనన్న ప్రభుత్వం....

టోఫెల్ పరీక్షలు:

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది ఇప్పటికే టోఫెల్ను ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వం.. 3వ తరగతి నుంచే తర్ఫీదు ఇస్తూ ప్రతి స్కూల్లో టోఫెల్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ అందజేత.. ఈ మేరకు ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇచ్చేలా అమెరికన్ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం..

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో జగన్




**రాజధాని వార్తలు, అమరావతి:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వలర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ ఎత్తున క్రైస్తవులు ఈ వేడుకలకు హాజరయ్యారు. సెమీక్రిస్మస్ వేడుకలకు సీఎం వైయస్.జగన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ మతపెద్దలతో కలిసి ముఖ్యమంత్రి వైయస్.జగన్ కేక్ కట్ చేశారు. ఇందిరాగాంధీ స్డేడియంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు జనం భారీగా తరలివచ్చారు. నగరానికి చెందిన క్రైస్తవులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీగా వచ్చారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ... క్రిస్మస్ శుభసందర్భంలో సెమి క్రిస్మస్‌ను జరుపుకున్నామన్నారు. ఈ మంచి రోజులో ఇక్కడికి వచ్చిన అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలే కాకుండా మొత్తం తెలుగురాష్ట్రాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ మీ అన్నగా, తమ్ముడిగా మెర్రీ క్రిస్‌మస్ ఇన్ అడ్వాన్స్ తెలియజేస్తున్నానన్నారు.

ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న రెవరెండ్ రాజారావు సుదీర్ఘంగా దేవుని గురించి సందేశం ఇచ్చారు. దేవుని విషయంలో మనందరికీ కూడా తెలిసిన ఒక్కటే ఒక్క విషయం మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ చూపించడమన్నారు. ప్రతి మనిషి ఆకాశమంత సహనం అలవాటు చేసుకోవడం, అవధులు లేని త్యాగం, మరీ ముఖ్యంగా శత్రువులపై కూడా క్షమాగుణం... ఇవన్నీ కష్టమైన విషయాలు అయినప్పటికీ వాటి ప్రాధాన్యతను మనం ఎప్పుడు గ్రహిస్తామో, వాటిని మనసారా పాటించాలని తాపత్రయపడతామో... అప్పుడు మనం కూడా దేవుడు నచ్చిన బిడ్డలుగా ఉంటామన్నారు.

దేవుడు ఆ మంచి మనసు మనందరికీ ఇవ్వాలని, రాష్ట్రాన్ని, ప్రజలను దేవుడు ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఇక్కడ ఉన్నవారితో పాటు తెలుగు రాష్ట్రాల్లో ని అందరికీ మరోక్కసారి మెర్రీ క్రిస్మస్ తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నానని ఆయన తెలిపారు.




# వైసీపీ నుంచి గ్రీన్ సిగ్నల్ ?

◆కొడుకు చల్లారావు టికెట్ పై క్లారిటీ ?

**రాజధాని వార్తలు, డెస్క్:** కాపు నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరికకు రంగం సిద్ధమవుతోంది. విపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అంటేనే మండిపడుతున్న ఆయన, త్వరలో వైసీపీ తీర్థం పుచ్చుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వైసీపీలో చేరినా ఎన్నికల్లో పోటీకి ఆయన ఆసక్తి చూపడటం లేదు. దీంతో ఆయన కుమారుడు ముద్రగడ చల్లారావుకు వైసీపీ టికెట్ కేటాయించేందుకు చర్చలు జరుగుతున్నాయి.

గతంలో కాపు రిజర్వేషన్ల కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వంతో అనేక ఇబ్బందులకు ముద్రగడ పద్మనాభం గురయ్యారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చినా యాక్టివ్ కాలేదు. కానీ ఇప్పుడు కొడుకు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికార పార్టీలో చేరేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ఇన్ ఛార్జ్ గా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డితో పాటు పలువురు నేతలు ముద్రగడ ఇంటికి వెళ్లి పలుమార్లు చర్చలు జరిపారు.

ఈ నేపథ్యంలో వైసీపీ ఇన్ ఛార్జ్ ల మార్పు సందర్భంగా ముద్రగడ ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కొడుకు చల్లారావు రాజకీయ భవిష్యత్తుపై క్లారిటీ దొరికితేనే ఆయన పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఇప్పటికే గోదావరి జిల్లాల్లో వైసీపీ ఇన్ ఛార్జ్ ల మార్పుపై కాక రేగుతోంది. ఈ తరుణంలో ముద్రగడ చల్లారావును కాకినాడ ఎంపీగా లేదా పెద్దాపురం ఎమ్మెల్యేగా పోటీ చేయించవచ్చని తెలుస్తోంది.

కాకినాడ సిట్టింగ్ ఎంపీ వంగా గీతను ఈసారి పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తున్నారు. అలాగే పెద్దాపురంలో గతంలో పోటీ చేసిన తోటవాణి స్థానంలో ఈసారి ఆమె భర్త తోట నర్సింహంకు జగ్గంపేట సీటు కేటాయిస్తున్నారు.

ఈ నేపథ్యంలో పెద్దాపురం సీటులో ఎమ్మెల్యేగా లేదా కాకినాడ ఎంపీగా ముద్రగడ చల్లారావుకు టికెట్ కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే అర్ధబలం ఆధారంగా టికెట్ల కేటాయింపు ఉండే అవకాశాలు ఉన్న తరుణంలో దీనిపై రెండు రోజుల్లో క్లారిటీ వస్తుందని తెలుస్తోంది. ఆపై ముద్రగడ వైసీపీలో చేరే అవకాశం ఉంది.

# ఆరోగ్య రథం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలకు ప్రజల నుండి అపూర్వ స్పందన




## టిడ్కో గృహ సముదాయంలో 100 మందికి పైగా వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ

మంగళగిరి, డిసెంబరు 20: నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని, ఆరోగ్య కేంద్రాల ద్వారా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ వైద్య సేవలో భాగంగా బుధవారం నాడు మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద ఆరోగ్య రథం ఉంచి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. టిడ్కో గృహ సముదాయంలో సంజీవని ఆరోగ్యరథం ద్వారా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఎక్కువగా చర్మ వ్యాధులతో బాధపడుతున్న వారు, జ్వరం, గొంతు నొప్పి, తామర, కళ్ళు తిరగడం, కఫం, బీపీ, షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్నటువంటి 100 మందికి పైగా వైద్య బృందంచే అందరికీ పరీక్షలు చేసి సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఇంజక్షన్లు చేశారు. కాగా ఈ ఉచిత వైద్య శిబిరంలో రక్త పరీక్షలతో పాటు ఈసీజీ కూడా తీశారు. పలువురికి ఆరోగ్యం పట్ల సరియైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చికిత్స పొందిన వారు మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేస్తున్నందుకు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు హాస్పిటల్లో ఫీజులు కట్టలేని వారికి నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు నియోజకవర్గ ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.

# రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెనను ప్రారంభించిన ఆర్థిక మంత్రి

◆ రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెనను ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

◆ కార్యసాధకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

◆ మూడు రాష్ట్రాల ప్రజలకు కీలకమైన వంతెన అందుబాటులోకి

**రాజధాని వార్తలు :** ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా: మూడు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు కీలకమైన నాగలదిన్నె వంతెనను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఎమ్మిగనూరులోని నందవరం మండలంలో రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెన నిర్మాణం ఎమ్మిగనూరు ప్రజలకోసం చేసిన శాశ్వత అభివృద్ధిగా మిగులుతుందని మంత్రి పేర్కొన్నారు. నాగలదిన్నె బ్రిడ్జిని పూర్తి చేయడం కోసం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పడ్డ శ్రమ, తపన మాటల్లో చెప్పలేనిదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. 2009లో కర్నూలు వరదల వల్ల పాత వంతెన కొట్టుకుపోయిన తరుణంలో 2011లో కొత్త వంతెనను నాటి ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మంజూరు చేయించుకున్నారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. అనేక కారణాల వల్ల బ్రిడ్జి నిర్మాణానికి పదేళ్ల కాలం పట్టినా ఎట్టకేలకు పట్టువదలకుండా ఎన్ని అవాంతరాలొచ్చినా అధిగమించి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే అడగ్గానే అంగీకరించిన విషయాన్ని ఆర్థిక మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే తుంగభద్ర నదికి అవతల ఉన్న రహదారిని మరింత సామర్థ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.

పాత వంతెనతో పోల్చితే ఎత్తు, పొడవు, సామర్థ్యవంతంగా భవిష్యత్ లో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా నిర్మించినట్లు ఆయన తెలిపారు. వంతెనలు, రహదారులు, భవన నిర్మాణాల వంటి శాశ్వతంగా నిలిచిపోయే పనులకు సీఎం ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తమ ప్రాంతానికి విచ్చేసిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కు స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, సర్పంచ్ లక్ష్మి, జిల్లా కలెక్టర్ గుమ్మళ్ల సృజన, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

rajadhanivartalu.com
9440662699

# సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ న్యాయ సహాయ బృందం ఏర్పాటు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ లో పోలీసులు,ప్రభుత్వ అధికారులు,రాజకీయ పార్టీల నేతల విద్వేషాలు,అరాచకాలు,దాడుల ఫలితంగా నష్టపోయిన బాధితులకు ఉచితంగా న్యాయసహాయాన్ని అందించి వారికి బాసటగా నిలవడానికి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్ చైర్మన్ గా ప్రముఖ న్యాయవాదులు ముప్పాళ్ళ సుబ్బారావు,నర్రా శ్రీనివాసులు, పి వి జి ఉమేష్ చంద్ర,ఎం.అశ్విని కుమార్,కె.అజయ్ కుమార్ పిఎస్పీ సురేష్ కుమార్, జంపని శ్రీదేవి కే.అరుణ పాలేపు వెంకట నరసింహారావు సభ్యులుగా న్యాయ సహాయ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు



సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సహాయ కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా వివిధ కారణాలతో బాధితులుగా మారి అనేక సమస్యలను ఎదుర్కొంటున్న నిస్సహాయులకు చేయూతని అందించటమే లక్ష్యంగా న్యాయ సహాయ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.త్వరలో 13 ఉమ్మడి జిల్లాల్లో కూడా జిల్లా స్థాయిలో న్యాయ సహాయ బృందాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు.న్యాయ సహాయం కావాలని కోరుకునేవారు 18004250264 టోల్ ఫ్రీ నెంబర్ను

citizensfordemocracy23@gmail.com ను

www.citizensfordemoracy.net వెబ్ సైట్ను సంప్రదించగలరని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సహాయ కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల కమిషనర్ల ఎంపిక కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని మినహాయించటం అప్రజా స్వామికం

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్ల0రెడ్డి లక్ష్మణ రెడ్డి

ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం బిల్లు 2023ను ఈనెల 12వ తేదీ రాజ్యసభలో ఆమోదించటానికి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించటం అప్రజా స్వామికమని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్ల0రెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఇప్పటివరకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం సెర్చ్ కమిటీలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు మరియు భారత ప్రధాన న్యాయమూర్తి ఉండేవారని నేడు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో అధికార పార్టీకి చెందిన మంత్రి ఉండే విధంగా మార్పులు చేయటం ద్వారా ఎన్నికల కమిషన్ తన తటస్థ స్వభావాన్ని కోల్పోతుందన్నారు.

బీజేపీ ప్రభుత్వం యొక్క ఈ తాజా చర్య ఎన్నికల కమిషన్ ఇప్పటికీ ఏవైనా తటస్థతకు సంబంధించిన అవశేషాలను కలిగి ఉంటే వాటిని కూడా కోల్పోతుందని వివరించారు. ఎంపిక విధానంలో ఇప్పటివరకు ఉన్న చిన్న చెక్ అండ్ బ్యాలెన్స్ కూడా ఇప్పుడు రద్దు అవుతుందని ఇది ప్రజాస్వామ్య మూలాధార సూత్రాలను ఉల్లంఘించడమే గాక దేశంలో ఫాసిస్ట్ నిరంకుశ పాలనను బలోపేతం చేస్తుందని వల్లవరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు. కావున ఈ దుర్మార్గపు చర్యకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య భావాలు ఉన్న ప్రజలందరూ ఉద్యమించాలని ఈ ఫాసిస్ట్ బిల్లును రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి దేశవ్యాప్తంగా శక్తివంతమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## అధికార మా! అహం భావమా!

చట్టం కొందరికేనా అందరికా? మంగళగిరి లో పుట్టినరోజు వేడుకలలో బుల్లెట్లతో ర్యాలీ.బుల్లెట్లు షాట్స్ వదులుతు పోలీసు స్టేషన్ అతి సమీపంలో జరుతున్న అధికార పార్టీ అన్న కారణంగా మౌనంగా ఉన్న పోలీసులు. సహజం గా ఇలా బైక్ ర్యాలీలో షాట్స్ కొట్టిన వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకుంటారు. కాని ఇక్కడ మాత్రం అలా కనిపించిన దాఖలలు లేవు. అధికార బలమా అహంకారమా అంటు అంబేద్కర్ సెంటర్ లో అంగన్వాడీ నిరసన కేంద్రం వద్దకు వచ్చే సరికి మరింత రెచ్చగొట్టే విధంగా బైక్ ర్యాలీ హారన్లు.అసలు కార్లకు సైరన్ ఏవరి అనుమతితో ? బైక్ ర్యాలీగా ఏవరి అనుమతితో? డివైడర్ కు బానర్స్ ఏవరి అనుమతితో? బుల్లెట్ల షాట్స్ ఏవరి అనుమతితో?అధికార పార్టీ అయితే ఇంతలా రెచ్చిపోతారా, ఇతరులను రెచ్చగొట్టే పనిలో ఉంటారా సమాధానం ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది కేవలం పుట్టినరోజుకే ఇంత హడావుడి చేసే మీరు ప్రజలకు మంచి చేయటంలో అంత ఉత్సాహం చూపరేందుకో!



# డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా!



# మళ్లీ భర్త విఘ్నేశ్ శివన్ డైరెక్షన్‌లో నయనతారా!

# RAJADHANI CLASSIFIED Ad. Call
# 9440662699, www.rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's / Prayer Halls

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada 866 691 9999
- For ads, Call rajadhanivartalu.com 9440662699








Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan